## యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ డిసి నల్లం చక్రధర అన్నారు. మంగళవారం ఆయన దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ బృందంతో యాత్రికులకు కల్పించవలసిన సౌకర్యాలపై సమీక్షించారు .అనంతరం యాత్రికులు విశ్రాంతి కోసం నిర్మించబోయే డార్మెంటరీ భవన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దుర్గేష్, ఎఇ, సిబ్బంది పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న ఆలయ డిసి

# కౌలుకు మిగిలేది కష్టమే

- విత్తనాలు, ఎరువుల ధరల రెట్టింపు
- సకాలంలో అందని రుణాలు, ధాన్యం సొమ్ము
- అధిక పెట్టుబడి.. ఆదాయం మొక్కుబడి

ప్రజాశక్తి - రాజోలు

సార్వా సాగు మాసుళ్ల దగ్గర పడటంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీ అవుతున్నారు. వరి సాగు చేసే రైతులకు వాతావరణం అనుకూలంగా ఉంది. ఇంత వరకూ బాగున్నా.. పెట్టుబడులు విషయానికొచ్చేసరికి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గతంతో పోల్చితే ధరలూ పెరగడంతో రైతులు వ్యవసాయం చేసేందుకు భయపడుతున్నాడు. రెండేళ్లకి ఇప్పటికీ పెట్టుబడుల్లో భారీ వ్యత్యాసం రావడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. జిల్లాల్లో ఆయకట్టు దిగువన ఉన్న సముద్ర తీరంలో కాకుండా ఎగువన ఉన్న బ్యారేజ్ సమీపంలో పంట పొలాలు సైతం ముంపు బారిన పడుతున్నాయి. దీనివల్ల దాల్వా సాగు రైతులకు జూదంగా మారిపోయింది. ఈ ఏడాది జిల్లాలో 1,69,000 ఎకరాల్లో సార్వా సాగు జరుగుతుందని అంచనా.

**రెట్టింపైన పెట్టుబడులు**

గడిచిన రెండేళ్లతో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపయ్యాయి.రెండు సంవత్సరాలు క్రితం ఒక ఎకరం పొలంలో వరిసాగు చెయ్యాలంటే రూ.20 వేల నుండి రూ.22వేల వరకు పెట్టుబడులు పెట్టేవారు. ప్రస్తుతం ఎరువుల ధరలు, ట్రాక్టర్ అద్దెలు, పురుగు మందులు ధరలు, కూలీలకు ఇచ్చే కూలిరేట్లు పెరగడం వల్ల ఒక ఎకరా వరిసాగుకు రూ.29 వేల నుంచి రూ.30 వేల వరకూ వెచ్చించాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. గతంలో ట్రాక్టర్ గంట సేపు దున్నడానికి రూ.800 తీసుకునేవారు. ప్రస్తుతం డీజిల్ రేట్లు పెరగడంతో గంటకు రూ.1100 నుంచి రూ.1200 తీసుకొంటున్నారు. రెండేళ్ల క్రితం కంటే ఇప్పుడు డిఎపి, గ్రోమోర్ 28-28-0, పొటాష్ వంటి ఎరువులపై ఒక్క బస్తాకు రూ.200 నుంచి రూ.300 వరకు పెరగడంతో పాటు కూలీలా రేట్లు పెరగడంతో పెట్టుబడులు అధికమవుతున్నాయి. ఎకరం పొలంలో వరి పంట బాగా పండితే 22 క్వింటాలు ధాన్యం దిగు బడులు వస్తాయి.

**కౌలు రైతులకు మిగిలేది ఏమిటి ?**

ఇక జిల్లాలో 75 శాతం మంది కౌలు రైతులే వాస్తవ సాగుదారులుగా ఉన్నారు. ఇప్పుడు పెరిగిన ధరలు వారిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. పంట పండించినా మిగిలేది ఏమీ కనబడటం లేదని కౌలు రైతులు వాపోతున్నారు. కౌలు రైతులు పంటకు సరాసరిన 15 బస్తాలు కౌలు కింద ఇవ్వాల్సి వస్తుంది. దిగుబడులు ఆశాజనకంగా లేక కౌలు ఖర్చులు తీసివేస్తే ఎకరాకు వచ్చే ఆదాయం రూ.21 నుంచి రూ.28 వేల వరకు మాత్రమే ఉండగా పెట్టుబడులు మాత్రం రూ.35 వేల రూపాయల వరకు అవుతోందనే భావన కౌలు రైతుల్లో కనిపిస్తోంది.

**సిసిఆర్‌సి కార్డులున్నా**

జిల్లాలో ప్రస్తుత సాగు కాలంలో 65,000 పంట సాగుహక్కు పత్రాలు సిసిఆర్‌సి ఇచ్చారు. అంటే జిల్లాలో 40 శాతం కౌలు రైతులు మాత్రమే సిసిఆర్‌సి కార్డులు పొందారు. గ్రామసభలు పెట్టడం, సిసిఆర్‌సి కార్డులు ఇచ్చేందుకే వ్యవసాయశాఖ పరిమితమవుతోంది. కార్డు జారీ చేసిన ప్రతి రైతుకు పంట రుణం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించినా.. క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. కౌలుకు తీసుకున్న పొలానికి సంబంధించి సదరు భూయజమాని ఆ సర్వే నంబరుతో అప్పటికే రుణం తీసుకుని ఉంటున్నారు. ఆ సర్వే నంబర్లను బ్యాంకర్లు నమోదు చేస్తున్నారు. మళ్లీ వాటిపైనే కౌలురైతులకు రుణం ఇచ్చే అవకాశం లేదు

**సాగు ఖర్చులు ఎకరాకు..రూ80 వేల పైనే**

ఎకరా సాగుచేసేందుకు సార్వాకు దాదాపు రూ.38,700 దాకా ఖర్చులు అవుతాయి. దాళ్వాకు రూ.10వేలు అదనం. ఆకుమడి, విత్తనాలు, ఎరువులకు రూ.1500, దమ్ముకి రూ.3600, లంకల బాగుచేతకి రూ.1000, ఊడ్పులు, ఆకుతీతకు రూ.4700, కలుపుమందు చల్లినందుకు కూలీ రూ.1200, కలుపుతీతకు, గడ్డికోతకి రూ.1000, ఎరువులు రెండు ధపాలకు రూ.5000, చిరుపొట్టదశల్లో పొటాష్, గుళికలకు రూ.1200, పురుగుమందు స్ప్రేయర్లు, నాలుగుసార్లకు రూ.11 వేలు, ఎలుకల నివారణకు రూ.500, కోతమిషన్, ట్రాక్టర్‌కు రూ.6 వేలు, ధాన్యం ఆరబోత, పట్టుబడికి రూ.2వేలతో కలిపి రూ.38,700 అవుతుందని జిల్లా కౌలు రైతు సంఘాలు అంచనా వేశాయి. రెండు పంటలకు కలిపి మొత్తం రూ.87,400 వరకు ఖర్చులు అవుతాయని అంచనా. ఇక కౌలు రెండు పంటలకు మెట్ట ప్రాంతంలో రూ.35 వేలు వరకు, డెల్టా ప్రాంతంలో ఇంకా ఎక్కువగా ఉంటుంది. వరి కోత మిషన్‌కు గంటకు ఇప్పుడు రూ.3300కు చేరింది.

### రుణాలు దక్కడం లేదు

కౌలు రైతులు పంట రుణాలు పొందడం కష్టంగా మారింది. 3 ఎకరాలు కౌలుకు చేస్తున్నా. బ్యాంకుల్లో రుణం దక్కక ప్రయివేటుగా అప్పులు చేస్తున్నాం. ఏటా సిసిఆర్‌సి కార్డు పునరుద్ధరించుకుంటున్నా. ఎప్పుడూ బ్యాంకులో రుణం దక్కలేదు. భూ యజమాని హామీ ఇస్తే బ్యాంకులో పంట రుణం ఇస్తామంటున్నారు. ప్రయివేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు చేసి పెట్టుబడి పెడుతున్నా.

**- కోన సత్యనారాయణ, కౌలు రైతు,శివకోడు, రాజోలు మండలం**

### పంట రుణాలు ఇవ్వాలి

వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి. జెఎల్‌జి, రైతు మిత్ర గ్రూపులకు కూడా రుణాలు ఇవ్వకుండా ఆంక్షలు పెడుతున్నారు. దీంతో కౌలు రైతులు అధిక వడ్డీలకు తెచ్చి వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టడంతో వారు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, బ్యాంకులు షరతులు వీడి కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి.

**- పీతల రామచంద్రరావు, జిల్లా కార్యదర్శి,కౌలు రైతు సంఘం**

# 'కోనసీమ' అభివృద్ధికి కృషి

**జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెం నాయుడు**

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెం నాయుడు అన్నారు. తాను ఆరు సార్లు ఎంఎల్‌ఎ, రెండు సార్లు మంత్రి అయ్యానంటే టిడిపి ఇచ్చిన అవకాశమేనని ఆయన అన్నారు. మంగళవారం స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోనీ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ఎన్‌డిఎ కూటమి సమావేశానికి అచ్చెం నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని అసలు టిడిపి ఉంటుందా అన్న భయం పెట్టాడనీ అన్నారు. అయినా మేము వెనుకాడకుండా ప్రజా సమస్యలు పై పోరాడుతూ ముందుకు వెళ్ళామని అచ్చెం నాయుడు అన్నారు. మంత్రి సుభాష్, ఎంఎల్‌ఎ అనందరావు, టిడిపి నాయకులు గంధం పల్లంరాజు, మెట్ల రమణ బాబు తదితరులు ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెం నాయుడును గజ మాలతో సత్కరించారు. మరొక మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇంచార్జి మంత్రి గా అచ్చెం నాయుడు జిల్లాకు రావడం సంతోషం అని నన్ను మా అధినేత చంద్రబాబు నాయుడు చిన్న విషయం పై మందలించారు. దీనిపై ట్రోల్ చేసిన వారి అందరికీ ధన్యవాదాలన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ మంత్రి అచ్చెం నాయుడు జిల్లా అభివృద్ధి సహకరించాలన్నారు. అమలాపురం లో ఏర్పాటు చేసిన కూటమి సమావేశానికి జనసేన లోని మూడు వర్గాలు ఆయా నేతలతో సమావేశానికి వచ్చారు. అయితే తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదంటూ ముగ్గురు మినహా అందరూ సమావేశాన్ని బాయ్ కాట్ చేశారు. జనసేన నేతలకు ప్రోటోకాల్ లేకపోతే ఊరుకోమనీ మంత్రి కార్యక్రమాల్లో కూడా పవన్ కళ్యాణ్ ఫోటో వేయలేదు అంటూ జనసైనికులు ఆందోళన చేశారు. ఈ సమావేశానికి జనసేన ముఖ్యనేత కల్వకొలను తాతాజీ హాజరు కాక పోవడం విశేషం. ఒక సమయంలో జనసేన నాయకులను చిన్నచూపు చూస్తున్నారంటూ వాగ్వాదానికి దిగారు. జనసేన నాయకుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కంచిపల్లి అబ్బులు, కొప్పుల నాగ మానస మాత్రమే సమావేశం లో వున్నారు. దివంగత మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణ రావు తనయుడు మెట్ల రమణబాబు కు సముచిత స్థానం కల్పిస్తామని ఇంచార్జ్ మంత్రి అచ్చెం నాయుడు అన్నారు. రమణబాబు స్వగృహం వద్ద మంత్రులకు ఎంఎల్ఎలకు, ఎంపీ లకు నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయా నేతలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తిక్కిరెడ్డి నేతాజీ, చిక్కాల గణేష్, నల్ల స్వామి, ఆశెట్టి ఆదిబాబు, వలవల శివరావు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గజమాలతో మంత్రి అచ్చెం నాయుడుకు సత్కారం

**మంత్రికి ఘన స్వాగతం**

**రావులపాలెం:** తొలిసారిగాజిల్లాకు విచ్చేసిన మంత్రి అచ్చెన్నాయుడుకు మంగళవారం కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, ఎన్‌డిఎ కూటమి నాయకులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా నాయకులతో ఎంఎల్ఎలతో, ఎంపీలతో సత్సంబంధాలు ఉన్నాయని జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎన్‌డిఎ నాయకులు అంతా ఏవిధమైన విభేదాలు పెట్టుకోకుండా ప్రజా ప్రతినిధులతో కలిసి అభివద్ధి వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర టిడిపి రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకష్ణ, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, ఎన్‌డిఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దేవాంగులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - మామిడికుదురు

రాష్ట్ర జనాభాలో 16శాతం జనాభా కలిగిన దేవాంగులకు రాష్ట్ర, స్థానికంగా నామినేటెడ్ పదవులు కేటాయించాలంటూ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కింజరపు అచ్చెంనాయుడుకు మంగళవారం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అడహాక్ కమిటీ సభ్యుడు కొండా జగదీష్ వినతి పత్రం అందజేశారున. 2014 -19 టిడిపి ప్రభుత్వ హయాంలో ఐదు కార్పొరేషన్ల చైర్మన్లు, మూడు దేవస్థానం డైరెక్టర్లు నియమిచారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు హిందూపురం పార్లమెంట్ మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్పను రాష్ట్ర పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా నియమించవలసినదిగా వినతి పత్రంలో కోరారు.

## ధాన్యానికి రూ.117 పెరిగిన మద్దతు ధర

ప్రజాశక్తి - అంబాజీపేట

గత సీజన్ కంటే క్వింటాలుకు రూ.117 మద్దతు ధర పెరగడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం తీసుకోవాలని సర్పంచ్ కోట బేబీ రాణి అన్నారు. చిరతపుడి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల శాఖ వ్యవసాయధికారి సిహెచ్‌డి.విజయకుమార్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ పంటకు సాధారణ రకం క్వింటాల్ రూ.2,300, గ్రేడ్-ఎ రకం రూ.2,320 చొప్పున మద్దతు ధర పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నేతల నాగరాజు, ఎఇఒ దుర్గారావు, విహెచ్‌ఎ ఎం.రవితేజ, వెటర్నరీ అసిస్టెంట్ కె.ఆనంద్‌కుమార్, రైతులు సూరిశెట్టి సుబ్బారావు, కడలి సత్యనారాయణ, డి.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ బేబీ రాణి, ఎఒలు

## చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

అంగన్‌వాడీకి వచ్చే చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్ర రావు సూచించారు. గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాలను మంగళవారం సర్పంచ్ రామచంద్రరావు పర్యవేక్షించారు. మునిపల్లి కోటు గట్టు కోడ్ నెంబర్ 260 అంగన్‌వాడీ కేంద్రంలో మౌలిక వసతులను సర్పంచ్ రామచంద్రరావు పరిశీలించి పిల్లల హాజరును ఆయన తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ డి. నాగలక్ష్మికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పిల్లలకు అందించే ఆహారంలో ఆరోగ్య సూత్రాలను పరిశుభ్రతను పాటించాలని ఎక్కువమంది అంగన్ వాడి కేంద్రాలకు వచ్చేటట్లు చూడాలని సర్పంచ్ రామచంద్రరావు ఈ సందర్భంగా సూచించారు.

చిన్నారుల హాజరును పరిశీలిస్తున్న సర్పంచ్ రామచంద్రరావు

# సమస్యలు పరిష్కరించాలని వినతి

- పిహెచ్‌సిల ద్వారా 104 సర్వీసులు నిర్వహించాలి
- బకాయిలు చెల్లించాలని 104 ఉద్యోగుల డిమాండ్

ప్రజాశక్తి - యంత్రాంగం

**జల్లాలో 104 ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పిహెచ్‌సీల్లో వినతి పత్రాలను మంగళవారం అందజేశారు. వివరాలు ఇవి..**

**అంబాజీపేట**: 104 సర్వీసులను గతంలో మాదిరిగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని ఇలా చేయుట వలన నిర్వహణ ఖర్చు రూ.50 వేలు మాత్రమే అవుతుందని 104 అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.త్రిమూర్తులు అన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అంబాజీపేట పిహెచ్‌సి వైద్యాధి. కారిణి వి.గౌతమికి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.త్రిమూర్తులు, జిల్లా ఉపాధ్యక్షులు యల్.రాజ్‌కుమారి అందజేశారు. అరవిందు యాజమాన్యం చెల్లించాల్సిన జీతాలు వెంటనే చెల్లించాలని, 2020లో చేరిన ఉద్యోగులకు జిఒ నెం. 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, శ్లాబ్ విధానాన్ని అమలు చేయాలని, పిఎఫ్ మరియు ఇఎస్ఐ యాజమాన్యం వాటా చెల్లించాలని, ప్రతి వాహనం నకు ఫిట్నెస్ ఇన్సూరెన్స్ చేయించాలని తదితర డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నారు. **మామిడికుదురు**: మూడు నెలల నుంచి చెల్లించాల్సిన పాత బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ 104 ఉద్యోగులు మంగళవారం నగరం, లూటుకుర్రు పి హెచ్‌సి వైద్యాధికారుణులు డాక్టర్ స్వర్ణలత, స్పందనలకు వినతి పత్రాలు అందించారు. గతంలో మాదిరిగా 104 సర్వీసులు పిహెచ్‌సిల పర్యవేక్షణలో నిర్వహించాలన్నారు. 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్లకు, డిఇఒలకు ఉద్యోగ భద్రత కల్పించి జిఒ నెంబర్ ప్రకారము వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లను వినతి పత్రంలో పేర్కొన్నారు. **ఉప్పలగుప్తం:** 104 సిబ్బందిని ఆదుకోవాలని అరవిందు యాజమాన్యం చెల్లించాల్సిన జీతాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర 104 ఎంఎంయు సంయుక్త కార్యదర్శి కుసుమ ఓం ప్రకాష్ డిమాండ్ చేశారు. 104 సిబ్బంది ని ఆదుకోవాలంటూ రాష్ట్ర 104 సిబ్బంది నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉప్పలగుప్తం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ దివ్య జ్యోతి కి ఓం ప్రకాష్ వినతిపత్రం అందజేశారు.

**ఆలమూరు:** మూడు నెలలుగా జీతాలు లేక ఆ ర్థి క ఇ బ్బం దు లు ప డు తు న్నా మ ని మండలంలోని 104 వాహనాల సిబ్బంది ఆవేద వ్యక్తం చేస్తూ రాష్ట్రంలోని 104 సిబ్బంది నిర్వహిస్తున్న నిరసనా కార్యక్రమంలో భాగంగా మంగళవారం చొప్పెల్ల పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ సువర్చలాదేవికి మండలంలోని 104 సిబ్బంది వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డిఇఒ వి.రోజా, పైలెట్ ఎల్.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** 104 సర్వీసుల్లో పని చేస్తున్న ఉద్యోగుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని జిల్లా సంఘం డిమాండ్ చేసింది. మండలంలోని కొత్తలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 104లో పని చేస్తున్న సిబ్బందికి చెల్లించాల్సిన వేతన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పి హెచ్ సి వైద్యాధికారి సిహెచ్. ముఖుంద కు వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు పి వినయ్,ఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** ప్రభుత్వ ఆధీనంలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని 104 డిఇఒలు, డ్రైవర్లు కోరారు. మండల పరిధి ఊబలంక, గోపాలపురం పిహెచ్‌సి పరిధిలో విధులు నిర్వహిస్తున్న 104 సిబ్బంది తమ సమస్యలు పరిష్కారం కి మంగళవారం వైద్యాధికారులు హసీనా, సాయిలేఖలకు వినతి పత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ.అరబిందో యాజమాన్యం తో చర్చలు జరిపి మాకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చాలన్నారు. 14 రోజులు నిరసన కార్యక్రమాలు చేపడతామని, సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒలు మాధవి, మేరీ, డ్రైవర్లు సతీష్, రాంబాబు పాల్గొన్నారు.

కొత్తలంక పిహెచ్‌సి వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్నఉ 104 సిబ్బంది

గోపాలపురం హిహెచ్‌సి వైద్యాధికారికి వినతిపత్రం అందజేత

అంబాజీపేట పిహెచ్‌సి వైద్యాధికారికి వినతిపత్రం అందిస్తున్న 104 జిల్లా ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, రాజకుమారి

# డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాల బహూకరణ

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలో ఉన్న సెయింట్ జాన్స్ హైస్కూల్‌కు సిఎస్ఆర్ ఆక్టివిటీలో భాగంగా కెనరా బ్యాంక్ స్పాన్సర్ చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాలను బహూకరించారు స్కూల్ ఉపాధ్యాయుల కోరిక మేరకు పూర్వ విద్యార్థి కెనరాబ్యాంకు డివినల్ మేనేజర్ ఉండ్రు అశోక్ కుమార్‌ను కోరగా విద్యార్థుల సౌకర్యర్థం ఈ డిజిటల్ క్లాస్ రూమ్ ను మంగళవారం స్కూల్లో ఉండ్రు వెంకటరత్నం చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఉండ్రు ఆశీర్వాదం, శ్యామలరావు, మాజీ సర్పంచ్ ఉండ్రు సుదర్శనరావు, సెయింట్ జాన్స్ హైస్కూల్ ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కార్టూన్ 'నిజం'




## జనసేనలో వైసిపి నేతల చేరిక

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో జనసేన నేత నాగిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సమక్షంలో పంచాయితీ మాజీ వైస్ ప్రెసిడెంట్ తో సహా ఆరుగురు వార్డు నెంబర్స్ తో పాటుగా సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు స్థానిక వైసిపి పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, జిల్లా కార్యదర్శి బొక్కా ఆదినారాయణ, సలాది జయప్రకాష్, కొత్తపల్లి నగేష్, పడాల అమ్మిరాజు, బావిశెట్టి తాతాజి, నాగిరెడ్డి మహేష్ , చింతలపూడి శ్రీనివాసు, తమ్మన ఏసు, నాగిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీలో చేరిన నాయకులతో శ్రీనివాస్

## పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు

స్థానిక హైస్కూల్‌ను మంగళవారం పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ మనము నిత్యము పాఠశాలలలో చేసి ప్రతిజ్ఞకు అనుగుణంగా విద్యార్థులు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు. ప్రతిజ్ఞ ప్రకారము ప్రతి ఒక్కరూ నడుచుకుంటే దేశములో ఎటువంటి అలజడులు, ఆందోళనలు జరగవన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సిహెచ్.నిరంజన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సీజనల్ అంటువ్యాధులు ప్రబలకుండా గొల్లవిల్లి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ముమ్మర పారిశుధ్య చర్యలు చేపట్టారు. వీధుల్లో బ్లీచింగ్ ముగ్గు చల్లి చెత్తను తొలగించారు. పారిశుధ్య పనులను సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ పరిశీలించారు. గ్రామస్తులు ఆరోగ్య సూత్రాలను పాటించాలని వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ శ్రీదుర్గ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు దోనిపాటి బాలమ్మ, జనసేన నాయకులు మంచెం బాలకృష్ణ, సలాది నాగరాజు, టిడిపి నాయకుడు కడలి శ్రీనివాసరావు, వైసిపి నాయకుడు జొన్నాడ చిన్ని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న సర్పంచ్ శ్రీదుర్గ,ఎంపిటిసి బాలమ్మ, నాయకులు

## గ్రామసభలో భూ సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని రైతులు వాటిని వినియోగించుకోవాలని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. మంగళవారం మండలంలోని మాచర కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వాసంశెట్టి సునీత విష్ణుమూర్తి అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామ సభలో తహశీల్దార్ చిన్నారావు పాల్గొని మాట్లాడారు. భూ సర్వేలో జరిగిన లోపాలు ఉంటే వాటిని సరిదిద్దేందుకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలో వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ చిన్నారావు మాట్లాడుతూ గత నెల 19న ప్రారంభమైన రెవెన్యూ గ్రామసభలు మంగళవారంతో ముగిసేయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాసంశెట్టి సునీత, విష్ణుమూర్తి, ఉప సర్పంచ్ అడపా వేణి, బాబ్జి, ఆర్ఐ అజ్జమ్మ, కార్యదర్శి చిన్న బాబు, గ్రామ విఆర్ఒ రాజారత్నం, రెవెన్యూ అధికారులు, విఆర్ఒలు, సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

మాచర్ల సభలో మాట్లాడుతున్న తహశీల్దార్ పి.చిన్నారావు

**సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సభలు**

**ఆలమూరు:** భూ సమస్యలపై రైతులు వేగంగా స్పందించి గ్రామ రెవెన్యూ సభలను తప్పక సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు అన్నారు. సందిపూడి పంచాయతీ వద్ద ఆయన ఆధ్వర్యంలో సర్పంచ్ తోట భవాని అధ్యక్షతన సిబ్బందితో గ్రామ రెవెన్యూ సభ మంగళవారం నిర్వహించారు. ఇందులో రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఐదు రకాలుగా ఉన్నాయన్నారు. అవి జాయింట్ ఫీల్డ్ విభజన, పట్టాదారు పేరు నమోదు, జాయింట్ ఫీల్డ్ మ్యుటేషన్, విస్తీర్ణం నందు వ్యత్యాసం, సర్వేనెంబర్ కొర్లేషన్ సవరణగా ఉన్నాయి. వీటి కొరకు ఫిర్యాదుదారులు దరఖాస్తుల రూపంలో అందజేయగా స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తోట వెంకటేశ్వర్లు, దొడ్డా సుబ్బారావు, డిప్యూటి సర్వేయర్ ప్రభాకరరావు, ఆర్ఐ రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి వీరరాజు, విఆర్ఒలు, గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తు పరిశీలిస్తున్న ఆలమూరు తహశీల్దార్ ప్రకాష్ బాబు

ప్రజాశక్తి
www.prajasakti.com



## నేరాలు ఘోరాలు

### రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

**ప్రజాశక్తి - జగ్గంపేట**

మండలంలోని గుర్రప్పాలెం గ్రామ శివారున మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..జగ్గంపేటకు చెందిన సత్తారపు సతీష్, గోళ్ళ నాని మండలంలోని భవరం గ్రామం నుంచి బైక్‌పై జగ్గంపేట వస్తుండగా, మోర్త సతీష్, మోర్త అబ్రహం, వేమగిరి యాకోబు జగ్గంపేట నుంచి గొల్లలగుంట బైక్‌పై వెళుతూ ఎదురుఎదురుగా ఢీకొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అవతల నుంచి వస్తున్నామనే సమాధానం తప్పితే అంబులెన్స్ మాత్రం రాలేదు. దీంతో స్థానికులు క్షతగాత్రులను స్థానిక సిహెచ్‌సికి ఆటోలో తరలించారు. సిహెచ్‌సిలో ఒకరే వైద్యులు ఉండటంతో సరియైన వైద్యం అందలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి ప్రయివేట్ అంబులెన్స్‌ను పిలిపించుకుని కుటుంబ సభ్యులు కాకినాడ ఆసుపత్రికి తరలించారు.

### మిస్సింగ్ కేసు నమోదు

**ప్రజాశక్తి - పెరవలి**

మండలంలోని కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన అబ్బిశెట్టి జయలక్ష్మి(53) మానసిక సమస్యతో బాధపడుతోంది. గతేడాది జనవరిలో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఆమె కోసం కుటుంబ సభ్యులు గాలిస్తూనే ఉన్నారు. ఎంతకీ ఆచూకీ తెలియకపోవడంతో మంగళశారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు

### పేకాడుతున్న నలుగురు అరెస్ట్

**ప్రజాశక్తి - సీతానగరం**

పేకాటి శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేశామని ఎస్‌ఐ రామ్ కుమార్ తెలిపారు. రఘుదేవపురం గ్రామంలో చెరువు వద్ద ఉన్న పొగాకు బేరన్‌లో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి పేకలు, రూ.6,280 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని ఎస్‌ఐ తెలిపారు.

### ఇసుక లారీ స్వాధీనం

**ప్రజాశక్తి - సీతానగరం**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీను సోమవారం అర్ధరాత్రి సీతానగరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సాధారణ తనిఖీల్లో భాగంగా సీతానగరం ఎస్‌ఐ పెట్రోలింగ్ చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీను గుర్తించారు. వాహనాన్ని అదుపులోకి తీసుకుని, జిల్లా భూగర్భ శాఖ అధికారులకు బదిలీ చేశారు. ప్రస్తుతం సీతానగరం పోలీసుల ఆధీనంలో ఇసుక లారీని ఉంచారు.

# అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు

### కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

**ప్రజాశక్తి - అమలాపురం**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కార సరళి మరియు పురోగతి అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యపై స్పష్టతతో పరిష్కార మార్గాలు చూపాలని, పరిష్కారంలో పారదర్శకత, నిబంధనలు పాటించి అర్జీదారుల సంతప్తే ధ్యేయంగా ప్రతి అర్జీని నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యపై స్పష్టత కలిగినప్పుడే అర్జీదారులు సంతప్తి చెందేలా పరిష్కరించగలుగుతారన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోగా నిబంధనలను పాటిస్తూ అధికారులు ప్రత్యేక దష్టి సారించి స్పష్టతతో కూడిన పరిష్కార మార్గాలు చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పారదర్శకంగా పరిష్కారం ఉండాలని, గడువుతీరిన అర్జీలు ఏ స్థాయిలోను పెండింగ్ ఉండరాదన్నారు. సంతృప్తికరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, ఆయా అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సమీక్షలో ఇప్పటివరకు పరిష్కారించిన దరఖాస్తులు, పరిష్కరించినవి సంతప్తికరంగా ఉన్నయా..లేవా, ఇంకా ఎన్ని అర్జీలను పరిష్కరించాల్సి ఉంది, పరిష్కరించక పోవడానికి గల కారణాలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించిన పిదప పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. సీఎంఓ ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన ప్రజాఫిర్యాదులు, జిల్లాలో వివిధ కార్యాలయాలలో పీజీఆర్ ఎస్ ద్వారా అందిన ప్రజా సమస్యల దరఖాస్తుల పరిష్కార విధానంపై జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి పరిష్కార సరళిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్‌ఒ ఇన్చార్జ్ వి.మదన్ మోహన్ రావు, ఆర్‌డిఒలు డి.అఖిల, పి.శ్రీఖర్, కె.మాధవి, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, జిఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ సువిజయ్, పిజిఆర్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

**రక్షిత మంచినీటి సరఫరా చేయాలని ఆదేశం**

జలజీవన్ మిషన్, కార్పొరేట్ సామాజిక బాధ్యత, ఎంపీ లాడ్స్ కింద మంజూరైన నీటి సరఫరా అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపుగా పూర్తి చేస్తూ ప్రజలకు సురక్షిత తాగునీటిని సమృద్ధిగా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య విభాగం ఇంజినీర్లను ఆదేశించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు కోనసీమ జిల్లాలో తాగునీటి వసతుల కల్పన, సిపిడబ్ల్యూ తదితన అంశాల పురో గతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రాంట్ల కింద వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరైన నిధులకు సంబంధించి డాక్యుమెంటేషన్ టెండర్ ప్రక్రియ నిర్వహణ పనులు ప్రారంభం పురోగతి అంశాలపై స్పష్టమైన నివేదికలను నియోజకవర్గ మండల స్థాయిలలో రూపొం దించి సమర్పించాలని ఆదేశిం చారు. జలజీవన్ మిషన్ మూడు దశలలో చేపట్టిన పనులు పురోగతిపై ఆరా తీశారు. పనుల స్థితిగతులు నిర్దేశింత గడువులు, ఆవా సాల వారీగా టాప్ కనెక్షన్ల వివరాలు పై ఆయన సమీ క్షించారు. మొదటి దశలో కుళాయి కనెక్షన్లు లేని ఆవాసాలకు డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయడం జరి గిందని, రెండో దశలో రేట్రో ఫిటింగ్ వర్కులు పురోగతిలో ఉన్నాయని మూడో దశలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మా ణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి కలెక్టర్‌కు తెలిపారు. అదేవిధంగా మూడు దశలలో జల జీవన్ మిషన్ కింద 1821 పనులు వివిధ కేటగిరీల కింద చేపట్టడం జరిగిందని ఎస్ఇ తెలిపారు. ఈ పనుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉత్ప న్నమైతే తమ దృష్టికి తెచ్చి పరిష్కార మార్గాలు కోరాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.చిట్ట చివరి లబ్ధిదారునీ వరకు కుళాయి కనెక్షన్లు అందిం చాలని ఆయన స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీరు మరియు పారిశు ద్ధ్య సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్కీములు నిర్వహణకు సంబంధించి టెండర్ల ప్రక్రియపై ఆయన ఇంజనీర్లకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో శాశ్వత త్రాగునీటి భద్రత కల్పించాలన్నారు. ఇప్పటికే ఉన్న తాగునీటి వనరులను మెరుగుపర్చి భూగర్భ జలాలు, ఉపరితల జలాలు వర్షపు నీటి సంరక్షణ భద్రత చర్యలను చేపట్టాలన్నారు. నీటి నాణ్యత పర్యవేక్షణ, నిఘా వ్యవస్థలు అంకిత భావం జవాబుదారితనం తో పని చేస్తూ ఇంటిస్థాయిలో నీటి కాలుష్యానికి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు . అంగన్వాడీ కేంద్రాలకు త్వరిత గతిన కుళాయి కనెక్షన్లు, రన్నిం గ్ వాటర్ తో మరుగుదొ డ్లు నిర్మాణాలు వేగవంతం చేస్తూ ఆయా వసతులను అందుబా టులోనికి తేవాలన్నారు పరిశుభ్రత మరియు బహిరంగ మలవిసర్జనను తొలగించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ జీవన నాణ్యతను మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు పద్మనాభం, రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన

**ప్రజాశక్తి - కపిలేశ్వరపురం**

స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలపై, రైతు సేవాకేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై తహాశీల్దార్ పి.చిన్నారావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ధాన్యం మద్దతు ధర ప్రతి రైతుకు తెలియజేయాలన్నారు. రైతులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ధాన్యం మద్దతు ధరను ఫీల్డ్ లెవెల్‌లో ప్రతి ఆర్‌బికె, పిఎసిఎస్, సిబ్బంది కి రైతులకు అవగాహన కల్పించాలన్నారు . మండల వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రతిరోజు రైతులవద్దకు వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మద్దతు ధర, ధాన్యంలో ఉండవలసిన తేమశాతం, నాణ్యత ప్రమాణాలు రైతులకు వివరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన నిర్దేశించబడిన అంశాలను ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, రైతు సేవా కేంద్రం సిబ్బందితో అనుసంధానం చేసుకొని రైతులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా గ్రామస్థాయిలో దాన్యం కొనుగోలు జరిగేటట్లు చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.రత్నకుమారి, మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్, వివిధ గ్రామాల వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యదర్శులు, ఆదర్శ రైతులు వైట్ల రామకష్ణ, కొరపాటి జానకి రామయ్య, కొమ్మిశెట్టి సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఓటు నమోదుపై అవగాహన

**ప్రజాశక్తి - ఐ.పోలవరం**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నిక ఓటు నమోదుకు అర్హులైన పట్ట భద్రులకు ఎంఎల్ సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ సోదరుడు బాబి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఐ.పోలవరం మండలం జి.వేమవరం గ్రామంలో ఉన్న ప్రత్యేక బస్త్రదం ఐ.పోలవరం, ముమ్మిడివరం, అల్లవరం, అయినవిల్లి, ఉప్పలగుప్తం మండలంలో ఉన్న పట్టభద్రులకు బాబి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోడిశెట్టి బ్రహ్మానందం, కోళ్ల వీర భద్రరావు, ముంగి కృష్ణ, యూనిట్ ఇన్ ఛార్జ్ పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు తదితరు పాల్గొన్నారు.

పట్టభద్రులకు అవగాహన కల్పిస్తున్న ప్రత్యేక బృందం

మందులపై ఆరా తీస్తున్న ఎంఎల్ఎ అశోక్

### ఆసుపత్రిలో ఎంఎల్ఎ తనిఖీలు

**ప్రజాశక్తి - యానాం**

స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలపై ఎంఎల్ఎ అసంతృప్తిని వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు అందించడం మానేసి ప్రయివేట్ దుకాణాల్లో తీసుకోమని చెప్పడంపై ఆయన మండిపడ్డారు. కాలం చెల్లిన మందులు ఇస్తున్నారని రోగుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని ఆసుపత్రి డిడి టి.రవిశంకర్, ఎడి పలాస్‌కుమార్ సన్యాల్‌ను నిలదీశారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. డాక్టర్లు, అంబులెన్స్ డ్రైవర్లు సమయపాలన పాటించడం లేదన్నారు. గర్భిణీ స్త్రీలను కాకినాడ రిఫర్ చేయాలనుకుంటే ముదస్తుగా వారికి తెలియ చేయాలని, అప్పటికప్పుడు చెప్పి తరలిస్తే మధ్యలో ఏమైనా జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్సరే మిషన్ కొరకు ముఖ్యమంత్రితో మాట్లాడతానని తెలిపారు. ఐసీయు విభాగాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి గత కొన్నేళు గాజీతాలు ఇవ్వడం లేదని వాటి వివరాలను తనకు సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడారు.

### రేషన్ పంపిణీ సజావుగా సాగాలి: ఆర్‌డిఒ

**ప్రజాశక్తి - ఆలమూరు**

ఎండిఎం వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ సజావుగా సాగాలని పంపిణీ దారులను రెవిన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన స్థానిక రెవెన్యూ అధికారులతో ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ వాహనాలను పనితీరును పరిశీలించారు. మండల కేంద్రమైన ఆలమూరులో తహాశీల్దార్ కెజె.ప్రకాష్ బాబుతో కలిసి పర్యటించి రేషన్ సరుకుల పంపిణీ మొబైల్ వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నియమ నిబంధనల ప్రకారం సరుకులు పంపిణీ జరిగే విధానాన్ని పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన రేషన్ సరుకుల పంపిణీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. లబ్ధిదారుల వద్దనుండి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ సుబ్బరాజు, ఆర్ఐ రమాయమ్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### సిఎం మాటలను శిరసావహిస్తా : మంత్రి సుభాష్

**ప్రజాశక్తి - రామచంద్రపురం**

నా మేలు కోరి సీఎం చంద్రబాబు హిత బోధ చేశారని, ఆయన మాటలను శిరసావహిస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆయన తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సంద ర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తన పనితీరు మెరుగుపరుచుకుంటానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు సలహాలు ఇస్తుంటారన్నారు. ఆ క్రమంలో మంచి, చెడు చెప్తారని ఆ మాటలను వక్రీకరించి కొన్ని మీడియా,సోషల్ మీడియాలో సీఎం మాటలు, భావాన్ని వక్రీక రించాయనివివరించారు. రెండు రోజులు గా తనపై ట్రోల్ చేస్తున్న విషయమై మంత్రి సుభాష్ స్పందించారు. సీఎం చంద్రబాబు మంచి నాయకులను తయారు చేసే అనుభవ శాలి అని, ఆయన మాటలు ఎప్పుడూ శిరసావహించి, ముందుకు వెళతానన్నారు. పట్టభద్రుల ఓటర్ నమోదు చేసే విషయమై సీఎం చంద్రబాబు చ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన మాటలను ఎవరో అసూయతో వాయిస్ రికార్డు చేసి బయటకు విడుదల చేయడం సరికాదని మంత్రి సుభాష్ హితవు పలికారు.

### 7న పాత వస్తువుల వేలం

**యానాం** : స్థానిక నెహ్రూ యువకేంద్రం కార్యాలయానికి చెందిన పాత వస్తువులను ఈ నెల 7న వేలం నిర్వహిస్తున్నట్లు కేంద్రం అధికారి తిర్రి గోపి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ వేలంలో ఉపయోగంలో లేని పాత వస్తువులైన ఇనుప కుర్చీలు, పాత కంప్యూటర్లు, టైప్ మెషిన్లు మొదలగు వస్తువులను వేలం వేస్తామన్నారు. వేలంలో పాల్గొనే వారు ఆధార్ కార్డు జిరాక్స్‌ను తీసుకురావాలన్నారు.

## వేర్వేరు చోట్ల అగ్ని ప్రమాదాలు

**ప్రజాశక్తి - యంత్రాంగం**

జిల్లాలో వేర్వేరు చోట్ల మంగళవారం అగ్ని ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో వాహనం, హోటల్, టైలరింగ్ దుకాణం దగ్ధమయ్యాయి. వివరాలు ఇవి..

కొత్తూరు సెంటర్ వద్ద వాహనంలో మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

**ఆలమూరు:** ఒఎన్‌జిసి వాహనం దగ్ధమైన ఘటనపై ఆలమూరు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తూరు సెంటర్ వద్ద ఉన్న ఒఎన్‌జిసి రిగ్గులో పనిచేసే సిబ్బందికి సంబంధించిన మహేంద్ర బొలెరో వాహనం ఆలమూరు నుండి కొత్తూరు సెంటర్ వైపుగా ప్రయాణిస్తుంది. ఈ వాహనంలో డ్రైవర్ తో పాటుగా విధులు నిర్వహిస్తున్న మరో ముగ్గురు సిబ్బంది ఉన్నారు. ఈ క్రమంలో ఆలమూరు యూనియన్ బ్యాంకు సమీపానికి వచ్చేసరికి వాహనం ఇంజన్ లో సాంకేతిక లోపంతో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన సిబ్బంది వాహనం నిలుపుదల చేసి, దాని నుండి దిగి దూరంగా పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నారు. వాహనంతో పాటుగా ఒఎన్‌జిసి పనిముట్లతో పాటుగా ఖరీదైన లాప్ టాప్ లు, మొబైల్ ఫోన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సిఐ సిహెచ్.విద్యాసాగర్ తో పాటు ఎస్ఐ ఎం.అశోక్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి ట్రాఫిక్ ను నియంత్రించారు. భారీ నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జె.హనుమంతరావు, ఎల్ఎఫ్ ఎం.వెంకటేశ్వర్లు, డిఒపి డి.సుబ్రహ్మణ్యం, ఫైర్ మ్యాన్ ఏ.వరప్రసాద్, పోలీస్ సిబ్బంది శ్రీనివాసరావు, రవి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** కూనవరంలో మంగళవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో కాఫీ హోటల్, టైలరింగ్ షాపు పూర్తిగా దగ్ధమయ్యాయి. హోటల్‌లో గ్యాస్ స్టవ్ నుంచి లేచిన మంటల కారణంగా బూసి సత్యనారాయణ హోటల్‌తో పాటు పక్కనే ఉన్న కుంచె వెంకటరమణ కు చెందిన టైలరింగ్ షాపునకు మంటలు వ్యాపించి దగ్ధమ్మయ్యాయి. ఆస్తి నష్టం సుమారు రూ.ఐదు లక్షలు ఉంటుందని అంచనా. అమలాపురం అగ్నిమాపక కేంద్రం దళం వచ్చి మంటలను అదుపు చేశాయి. అగ్ని ప్రమాదం జరిగే సమయంలో హోటల్లో టీ తాగేందుకు వచ్చిన పలువురు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. హోటల్లోని రెండు గ్యాస్ సిలిండర్లు అగ్ని ప్రమాదంలో భారీ శబ్దంతో పేలడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందారు.ఈ ప్రమాదంలో హోటల్ యజమాని కుమారుడు రాజేంద్రప్రసాద్ కు గాయాలు కావడంతో 108 లో అమలాపురంలో ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.ఘటన స్థలాన్ని సర్పంచ్ వాకపల్లి ఈశ్వరీ సత్యనారాయణ, ఎస్ఐ సిహెచ్.రాజేష్, విఆర్ఒ,కె. సూర్యకుమారి తదితరులు పరిశీలించారు.

కూనవరంలో దగ్ధమవుతున్న కాఫీ హోటల్, టైలరింగ్ షాప్


**మహారాజశ్రీ విజయవాడ 14వ అధనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ కోర్టులో**

**FCOP No.1389 / 2019**

బిట్వీన్
మాచినేని శిల్పా ...పిటీషనర్
వర్సెస్
మాచినేని కృష్ణకాంత్ ...రెస్పాండెంట్
టు (రెస్పాండెంట్)

మాచినేని కృష్ణకాంత్, తండ్రి : M.V.నాగేశ్వరరావు, వయస్సు 42సంIIలు,Sr. మెయింటెనెన్స్ ఇంజనీర్, బేకర్స్ & హాఫ్స్ సింగపూర్ PET ప్లాట్ నెం.28 & 34, APIIC,ఇండస్ట్రియల్ పార్క్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, సెల్ నెం.9966133353

పై నెంబరు FCOP లో మాచినేని శిల్పా పిటీషనర్ అయి ఉన్నారు. సదరు మాచినేని కృష్ణకాంత్ FCOP నందు రెస్పాండెంట్ గా యుండి యున్నారు. పిటీషనర్ అయిన మాచినేని శిల్పా సదరు మాచినేని కృష్ణకాంత్ పై విజయవాడ 14వ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలి కోర్టు నందు మెయింటెనెన్స్ కొరకు తన భర్త అయిన మాచినేని కృష్ణకాంత్ పై పిటీషన్ దాఖలు చేసి యున్నారు. గౌరవ కోర్టు వారు పిటీషనర్‌కి అనుకూలముగా తీర్పు ఇచ్చి యున్నారు. దానికి గాను పిటీషనర్ **Crl.M.P.No.83 / 2024** దాఖలు చేసి శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్ అయిన మాచినేని కృష్ణకాంత్ గారికి నోటీసులు జారీ చేసి యున్నను. సదరు నోటీసులను ఉద్దేశ్యపూర్వకముగా వాటిని తీసుకొనకుండా వుండుట చేత పిటీషనర్ శ్రీ కోర్టు వారికి పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయుటకు పిటీషన్ దాఖలు చేసుకోగా శ్రీ కోర్టు వారు దానికి అంగీకరించి నందున రెస్పాండెంట్ అయిన మాచినేని కృష్ణకాంత్ గారికి శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా నోటీసు ఈ FCOP దావాలో రెస్పాండెంట్ కు జారీ చేయడం అయినది. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ. **20-12-2024**న ఉదయం గం.**10.30** నిIIలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తెలుపు కోవలెను. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనవది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**వాయిదా తేదీ : 20-12-2024**

**Bandla Sambasiva Rao**
Advocate
D.No.27-20-33,
Museum Road
Vijayawada
CellNo.9848020180

విజయవాడ
29-10-2024


## నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

▸ పంచాయతీరాజ్ డిఇ సూర్యనారాయణ

**ప్రజాశక్తి - ఆలమూరు**

అభివృద్ధి పనుల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ఎవి.సూర్యనారాయణ గుత్తేదారులకు ఆదేశించారు. గత నెల 17న కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు భూమి పూజ చేసిన బడుగువానిలంక ప్రధాన రహదారికి సిసి రోడ్డు విస్తరణ పనులు మంగళవారం పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ డి.వీరభద్రరావుతో కలిసి ఆయన పరిశీలించారు. డిఇ మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలను పరిశీలించామన్నారు. అలాగే గుత్తేదారులకు నిర్మాణాల్లో నిబంధనలు పాటించాల తెలిపారు. బివిలంకలో రూ.30 లక్షలు ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో రహదారికి ఇరువైపులా మొత్తం 8 అడుగులు వెడల్పుతో సిసి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గతంలో 10 అడుగుల రోడ్డు ఉండగా దీంతో కలిపి మొత్తం 18 అడుగులు రహదారిగా అభివృద్ధి చేస్తారన్నారు. అలాగే పినపల్ల, చెముడులంక, చొప్పెల్ల, తదితర గ్రామాల్లో అభివృద్ధి పను లు పరిశీలనలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కూట మి నాయకులు పాలూరి గోవింద రాజు, దూలం రాంబాబు, పడాల అమ్మిరాజు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు వంశీ, విస్సు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ డిఇ సూర్యనారాయణ


**పడిపోయినవి**

తూIIగోIIజిల్లా, రాజమహేంద్రవరం పట్టణ గ్రామ కాపురస్తులు **శిరపరపు మోహన్‌రావు గారి భార్య అయిన జ్యోతికుమారి** అను నేను విన్నవించుకొను విన్నపములు.

నేను నా భర్త ఇరువురూ నా తల్లిదండ్రుల ఇంటి నుండి అనగా గోకవరం నుండి రాజమహేంద్రవరం వచ్చు దారిలో దివి. 22-10-2024 రాత్రి 7 గంII సమయంలో గోకవరం గ్రామ శివారులో నాకు గల అన్ రిజిష్టర్డ్ దాన శెటిల్‌మెంటు దస్తావేజు దివి. 7-5-2007 సంII తేదీ గల కాగితాలు పడిపోయినాయి. కావునా దానికి సంబంధించిన కాగితాలు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు సంప్రదించి కాగితాలు ఇప్పించకోరుతాము. ఎవరైనా పై కాగితాలు దొరికిన ఎడల మాకు అందచేసినచో తగిన పారితోషికం ఇవ్వబడును. ఎవరైనా అక్రమ లబ్ది పొందుటకు ఉపయోగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొందురు.

**శిరపరపు జ్యోతికుమారి**
డో.నెం. 36-28-39,
ఇన్నీసుపేట, రాజమహేంద్రవరం,
సెల్:8019220818



**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**

**O.S. No. 241/2024**

*Between:*
Puvvala Vara Prasad ...*Plaintiff*
AND
Satyam Satish,and others ...Defendants

1. Satyam Satish, S/o. Nageswara Rao, Hindu, aged 33 years, D.No. 4-243/2, Society Street, Inugantivaripeta, Muggulla, Seethanagaram Mandal, E.G.Dt.,

...*1, Defendant*

పై నెంబరు దావాలో 1, ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **11-11-2024 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**జి.ఎస్.ఎస్.మురళీమోహన్**
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
01-11-24 అడ్వకేట్స్, రాజమండ్రి



**మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**

**O.S. No. 1180/2022**

*Between:*
1. Smt. Marthvampati Chamundeswari
2. Mr. Marthvampati Gopi Krishna.

...*Plaintiffs*
AND
M/s.Gayatri English Mediurn Public School,and others ...Defendants

1. M/s.Gayatri English Mediurn Public School, Rajahmundry. Represented by Correspondent, Mr.Doddi Ramaswamy Naidu, Door No. 2-40-151, Oup.Railaway Hospital, Behind Medplus, Main Road, Aicot Gardens, Rajamahendravarem,

...*1,Defendant*

పై నెంబరు దావాలో 1, ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **11-11-2024 సంIIరం తేదీ ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**జి.ఎస్.ఎస్.మురళీమోహన్**
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
01-11-24 అడ్వకేట్స్, రాజమండ్రి



**నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం**

**ఆర్.ఓ.సి. నెం. 12285/2002-ఎ1** **తేది.05-11-2024**

**వేలం నోటీసు**

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధీనములోని వివిధ షాపింగ్ కాంప్లెక్సులలో ఖాళీగా ఉన్న షాపు రూములు (జాబితాలో 8వ కాలము నందు చూపబడిన రిజర్వుడు కేటగిరి షాపులు మినహాయించి) స్వాధీనం చేయబడిన తేదీ నుండి లేదా నగరపాలక సంస్థ నిర్ణయించిన తేదీ లగాయితూ 3 సంవత్సరముల కాలం నెలసరి అద్దె చెల్లించు ప్రాతిపదికపై అనుభవించు గుత్త హక్కును వేలమును నగరపాలక సంస్థ కార్యాలయము నందు ది. 20-11-2024 తేదీ నుండి ది. 25-11-2024 తేదీ వరకు నిర్వహించబడును.

వేలములో పాల్గొనుటకు ఆసక్తి గలవారు యిందుతో జతపర్చబడిన పట్టికలో చూపిన ప్రకారము ధరావత్తు సొమ్ము కమిషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం వారి పేరున డిమాండు డ్రాఫ్టు మరియు మూడు సంవత్సరముల కాలమునకు బ్యాంకు గ్యారంటీ తీసుకొని ఆఫీసులో ది. 19-11-2024వ తేదీ మధ్యాహ్నం గంII 1.00 లోపు దరఖాస్తు దాఖలు చేయవలెను. చెక్కులు స్వీకరించబడవు. ఒక్కొక్క షాపునకు విడివిడిగా ధరావత్తు, బ్యాంకు గ్యారంటీ, ఆధార్ జిరాక్సులతో దరఖాస్తు దాఖలు చేయవలెను. దరఖాస్తు దాఖలు పరచినవారిని మాత్రమే వేలమునకు అనుమతించబడును. వేలం కమిషనరు గారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును. వేలములో పాల్గొనువారు నగరపాలక సంస్థకు ఏ విధమైన బకాయిలు వుండరాదు.

వేలములో ఖాయపరచిన అద్దెతో 3 నెలల అద్దె (జి.ఎస్.టి. అదనము) అడ్వాన్సుగా 7 దినములలోగా చెల్లించిన తదుపరి షాపు అప్పగించబడును. వేలములో ఖాయపరచిన అద్దెపై 18% జి.ఎస్.టి. తో ప్రతి నెల 10వ తారీఖు లోగా కలిపి చెల్లించవలెను. మొదటిసారి లీజు కాలము 3 సంవత్సరములు, తదుపరి 3 సంవత్సరములకు స్థాయీ సంఘము వారి ఆమోదమునకు లోబడి 33 1/3 శాతం పెంపుదల (లేదా) 10% మార్కెట్ విలువ సంవత్సరము అద్దెగా లేదా పరిసరాల ప్రాంతాలలోని షాపుల అద్దె విలువ ఏది అధికమో దానిపై అద్దె హెచ్చింపు నిబంధనపై పొడిగించబడును. లీజుకాలము 25 సంవత్సరముల వరకు మాత్రమే పొడిగించబడును. తదుపరి షాపు నగరపాలక సంస్థకు అప్పగించవలెను. వేలం ఖాయపరచుటకు లేదా తిరస్కరించుటకు కమిషనరు గారికి పూర్తి అధికారం కలదు. మరియు నగరపాలక సంస్థ విధించు అన్ని ఇతర షరతులకు లోబడి వేలము నందు పాల్గొనవలెను. నగరపాలక సంస్థ కార్యాలయములో రెవెన్యూ విభాగము నందు ఎ16 గుమస్తా నుండి షాపులు, నెలవారీ అద్దె, చెల్లించవలసిన ధరావత్తు, దాఖలు చేయవలసిన బ్యాంకు గ్యారంటీ, వేలం నిర్వహించుచున్న తేదీ మొదలగు వివరములను పొందగలరని తెలియచేయడమైనది.

సం/- **కేతన్ గార్గ్,** కమిషనరు
నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం